:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (28.09.2020)

**01.** పల్లవి : సకలాపరాధములు శమియించుకోవయ్యా !
అకలంకమైన నీ యానతిలో దానను !! !! సకలా !!

**02.** చరణం : చేరి నీ పాదములకు సేవసేసే నంటినా !
నేరుపులు నీ వెరగనివి లేవు !
ఏరీతినైనా చెయ్యెత్తి మొక్కేనంటినా !
కారణాలు నీవిన్ని కాననివి కావు !! !! సకలా !!

**03.** చరణం : మనసిచ్చి నీతోను మాటలాడేనంటినా !
వెనక ముందర నీకు వింతకాదు !
చనవు నెరపి నీ సరుస నుండే నంటినా !
వినికి తా నీవు తొల్లి విననిదికాదు !! !! సకలా !!

**04.** చరణం : గక్కన కాగిట నిన్ను కరగించే నంటినా !
ఇక్కువల నీకు నీవి ఎరవుకాదు !
చిక్కి నన్ను కూడితివి శ్రీ వేంకటేశ్వర నీవు !
పెక్కు సొత్తు లెల్ల నీకు భేదము కాదు !!

\- - -